RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

(RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 178 పేజీలు: 08 శనివారం13 డిసెంబర్2025

# నేను ఎప్పటికైనా సీఎం అవుతా

ప్రజా గొంతుక డెస్క్ తాను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతానని, 2014 నుంచి రాష్ట్రంలో జరిగిన అన్ని విషయాలపై విచారణ జరిపిస్తానని రాజకీయాల్లో జాగృతి నాయకురాలు కవిత సంచలన ప్రకటన చేశారు.

తనపై వస్తున్న అవినీతి ఆరోపణలను కవిత గట్టిగా ఖండించారు. "పదేళ్లలో నేను ఒక్క రూపాయి కూడా లాభం పొందలేదు" అని స్పష్టం చేస్తూ "మీ అవినీతిని నాపై రుద్దొద్దు" అంటూ ఆరోపణలు చేస్తున్న వారికి గట్టి కౌంటర్ ఇచ్చారు. పార్టీ నుంచి బయటికి గెంటేసింది గాక ఇప్పుడు పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటి అల్లుడిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేసారు.



## తల్లి కులం ఆధారంగా ఎస్సీ సర్టిఫికెట్

ప్రజా గొంతుక డెస్క్ తల్లిదండ్రుల 'కులాంతర' వివాహం చేసుకున్నప్పటికీ, తల్లి కులం ఆధారంగా అమ్మాయికి ఎస్సీ సర్టిఫికెట్‌ను ఇవ్వడానికి సుప్రీంకోర్టుఅనుమతించింది.పుదుచ్చేరి బాలికకు ఆమె తల్లి కులం ఆధారంగా ఎస్సీ కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సోమవారం ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. కులాంతర వివాహం చేసుకున్న అమ్మాయికి కుల ధృవీకరణ పత్రం జారీ చేసే కేసులో భారత సుప్రీంకోర్టు ఒక ముఖ్యమైన తీర్పు ఇచ్చింది.



# పెరిగిన చలి..

ప్రజా గొంతుక డెస్క్ చలిపులి పంజా విసురుతోంది. చలికి గజగజ వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది.సాధారణం కన్నా రెండు, మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారిణి శ్రావణి చెప్పారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. శుక్ర, శనివారాల్లో శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# గ్లోబల్ ఎకనమిక్ హబ్‌గా విశాఖ

ప్రజా గొంతుక డెస్క్ పరిశ్రమలు, ఐటీ, టూరిజం, అర్బన్ డెవలప్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, మౌలిక వసతులు ఇలా అన్ని విధాలా విశాఖ రీజియన్ అభివృద్ధి కావాలని నిర్దేశించారు.విశాఖను మురికి వాడలు లేని నగరంగా తీర్చిదిద్దాలని, వీఈఆర్ అభివృద్ధికి అవసరమైన భూ సేకరణను వివాదాలు లేకుండా జరపాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. విశాఖ, అమరావతి, తిరుపతి ఇలా 3 ఎకనమిక్ రీజియన్లుగా మొత్తం రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు






# భారీగా రేషన్ కార్డులు రద్దు

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ రేషన్ కార్డుల ఏరివేత ప్రక్రియలో కీలక చర్యలు తీసుకుంది. 2025 అక్టోబర్ నాటికి 50,681 రేషన్ కార్డులు రద్దు చేసినట్లు కేంద్ర వినియోగదారుల శాఖ వెల్లడించింది.కేవైసీ ప్రక్రియ ద్వారా ఒక్క రేషన్ కార్డును కూడా రద్దు చేయలేదని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియలో అనర్హులపై చర్యలు తీసుకొని, నకిలీ పత్రాలతో రేషన్ కార్డులు పొందినవారు, అధిక ఆదాయం ఉన్నప్పటికీ రేషన్ కార్డులు కొనసాగిస్తున్నవారు గుర్తించబడ్డారు. రేషన్ కార్డుల పరిశీలన ద్వారా ఈ రద్దు చర్యలు తీసుకున్నారు

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు

ప్రజా గొంతుక డెస్క్ నరేంద్ర మోదీ సర్కార్ మరో సంచలన నిర్ణయానికి తెరలేపింది. ఉపాధి హామీ పథకం పేరును మార్చేసింది. ఇప్పటివరకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఉన్న పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది.పేరు మార్పుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇప్పటివరకు ఉన్న పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచింది. ఇక ఉపాధి హామీ కూలీల వేతనాలను కూడా పెంచింది. ఇక పథకానికి రూ.1.51 లక్షల కోట్లను కేటాయిస్తూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.




# రెండు సార్లు యూపీఐ సేవలు బంద్!




ప్రజా గొంతుక డెస్క్మొబైల్, నెట్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవు. 13వ తేదీ కొన్ని గంటల పాటు అందుబాటులో ఉండవని హెచ్‌డీఎఫ్‌సీ ప్రకటించింది. 13వ తేదీ ఉదయం 2.30 గంటల నుంచి 6.30 గంటల వరకు మొబైల్, నెట్ బ్యాంకింగ్ సేవలు ఆగిపోతాయని వెల్లడించింది. ఇక డిసెంబర్ 21న ఉదయం 2.30 గంటల నుంచి 6.30 గంటటల వరకు నిలిచిపోనున్నాయి. మెయింటనెన్స్ కారణంగా సేవలు అందుబాటులో ఉండవని స్పష్టం చేసింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం13
డిసెంబర్2025



## అభివృద్ధికి ముందడుగు సాల్వతో సత్కరించిన పల్లాజి

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగాలి కలిసినకొండాపూర్ గ్రామలిసర్పంచ్దేవేందర్ నాయక్ ప్రజా గొంతుక ప్రతినిధిగుగులోతు రమేష్ నాయక్చిల్పూర్ కొండాపూర్ గ్రామ బి ఆర్ ఎ స్ పార్టీ బలపర్చిన అభ్యర్థి దేవేందర్ నాయక్ గెలుపొందిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన కొండాపూర్ గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ లోడెంరజిత రవీందర్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు గాలి ప్రవీణ్ కూరపాటి దేవేందర్ పోతన రాజు గుగులోతు నరేందర్ నాయక్ మరియు బిఆర్ఎస్ గ్రామ ముఖ్య నాయకులుపళ్ళ రాజేశ్వర్ రెడ్డి ను మర్యాదపూర్వ కలిశారు అదేవిధంగా గ్రామానికి ఎల్లవేళలానా సహాయ సాకారాలు ఉంటాయని హామీ ఇచ్చినజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ గుగులోతు దేవేందర్ నాయక్

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారుల విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం. "కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్.ఎం షౌకత్ అలీ"



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)డిసెంబర్12::మద్దూరు(దూల్మిట్ట)పంచాయతీ ఎన్నికల 2025 తొలి విడతలో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై మద్దూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు ఎఫ్.ఎం షౌకత్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం, కాంగ్రెస్ ప్రభుత్వ విశ్వాసానికి నిదర్శనమని పేర్కొంటూ, ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపధ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన తెలుపుతూ గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో ప్రజలను నేరుగా కలిసే పద్దతి కాంగ్రెస్ కి మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ఇందిరమ్మ ప్రజాపాలన సంక్షేమం అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని అన్నారు.

## తొలి విడత ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులదే హవా...



ప్రభుత్వంపై విశ్వాసానికి ఇదే గుర్తింపు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్.ప్రజా గొంతుక కొమురవెల్లి : ఈ నెల 11 న జరిగిన తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘనవిజయం సాధించడంపై కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో 70% స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలవడం కాంగ్రెస్ ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దంపట్టే ఈ ఫలితాలు ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్ కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన, సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజాపాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని అన్నారు . సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి నినాదానికి ప్రజలు పట్టం కట్టారని సర్పంచ్ ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘనవిజయం ప్రత్యేక%శీ% అని మహదేవుని శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్ కు మద్దతు తెలపడం గ్రామా పాలన వ్యవస్థలో నూతన దిశకు సాంకేతం అని ఆయన వ్యాఖ్యానించారు. పంచాయతీ ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని, గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి, ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతానికి మార్గదర్శకమని మహాదేవుని శ్రీనివాస్ అన్నారు



## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలుపుకై ప్రచారం.

నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 12:మెదక్ జిల్లా. శివంపేట మండలం,సికింద్లాపూర్ పిట్టెల వాడలో సర్పంచ్ అభ్యర్థి అరుణ రెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం పిట్టల వాడకు సంబంధించిన దేవాలయ, సీలింగ్, పేద ప్రజల భూములను దౌర్జన్యంగా కబ్జాలు చేసి పేద ప్రజలను కొట్టడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అరుణ రెడ్డి గారిని గెలిపిస్తే పిట్టల,సికింద్లాపూర్ సంబంధించిన భూముల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది. పేద ప్రజలకు ఎల్లపుడు అండగా ఉంటా,నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసమే పాటుపడేది కాంగ్రెస్ పార్టీ అన్నారు.తొలి విడత సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ మద్దతుదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనను మెచ్చిన పల్లె జనం,సంక్షేమ సర్కార్ కు జై కొట్టినారు. రెండు,మూడు విడతల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులకు ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## వేముల రమణమ్మను పులిగిల్ల సర్పంచ్ గా గెలిపించండి



సిపిఎం జిల్లా నాయకులు, న్యాయవాది, మామిడి వెంకటరెడ్డి పిలుపువలిగొండ డిసెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేటువంటి కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి వేముల రమణమ్మ చంద్రయ్య ను పులిగిల్ల గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఓట్లు వేసి గెలిపించుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు న్యాయవాది మామిడి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు వలిగొండ మండలంలోని పులిగిల్ల సర్పంచ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులను, గెలిపించాలని ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, ప్రజా సమస్యల పట్ల అవగాహన ప్రజా సమస్యల మీద పనిచేసిన అనుభవం కలిగిన అభ్యర్థులకు మనం వేసే ఓటు ఐదు సంవత్సరాలు గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గ్రామంలో ఉండి నిరంతరం ప్రజా సమస్యల మీద గ్రామ సమస్యల మీద పనిచేసే కమ్యూనిస్టులను సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు వాకిటి వెంకటరెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి శాఖ కార్యదర్శి నరసింహ,వడ్డెమాను వెంకటయ్య, రంగారెడ్డి, వరికుప్పల మల్లేశం, వేముల నాగరాజు, వడ్డేమాన్ మధు, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై బాబా షరీఫ్ ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మరియు వార్డు మెంబర్ల గెలుపుకై దేవలమ్మ నాగవరం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థుల అందర్నీ గెలిపించాలని గ్రామ ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామాన్ని కలియ తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థించారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రచారంలో ఉధృతంగా పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరుస్తూ ఓటు అడుగుతున్నారు వారి వెంట పోటీ చేస్తున్న అభ్యర్థులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు ముందుండాలని కార్యకర్తలకు సూచించారు.



## కంది గడ్డ తండా వాసులు పలువురు బి ఆర్ ఎస్ లో చేరిక .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 12 డిసెంబర్ 2025. మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న , మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు.చెన్నారావుపేట మండలంలోని కందిగడ్డ తండ గ్రామ కాంగ్రెస్ నాయకులు గుగులోతు సుధాకర్. గుగులోతు బాలు. బిచ్చ.మూడు స్వామి. మాజీ వార్డ్ మెంబర్ శ్రీను.రవి. పాల్తీయ రవి. బానోత్ సంపత్. రవి. మూడు వినోద్. నునావత్ సీతారాం. బానోత్ శంకర్. గుగులోతు శంకర్. గార్లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న గారు %ఉ% మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ గార్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి , గుగులోతు కృష్ణ , స్వామి నాయక్ , గ్రామ పార్టీ అధ్యక్షులు, గుగులోతు ప్రభాకర్ , కార్యకర్తలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వార్డ్ ను అభివృద్ధి చేసే భాధ్యత నాదే

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ 8 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊదరి రమేష్ గౌన్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారీటితో గెలిపించగలరని ఎనిమిద వ వార్డు ఓటర్లను కలుస్తూ ఓటును అభ్యర్థించిన ఊదరి రమేష్. వార్డ్ లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు.భారీ ఎత్తున కార్యకర్తలతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.గౌన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## గ్రామాభివృద్ధికి కృషి

ఎర్కారం నూతన సర్పంచ్ కుంటిగొర్ల శ్రీను యాదవ్ప్రజా గొంతుక న్యూస్,(డిసెంబర్ 12)సూర్యాపేట: ఎర్కారం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఎర్కారం గ్రామ సర్పంచ్ కుంటిగొర్ల శ్రీను యాదవ్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో సమీప అభ్యర్థిపై 154 ఓట్లతో మెజారిటీ సాధించినట్లు చెప్పారు. తనతోపాటు ఐదు ఐదు వార్డులలో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మురహరి ఆగమ్మ గారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించిన - రాణా ప్రతాప్ రెడ్డి .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 12 డిసెంబర్ 2025.చెన్నరావుపేట మండలం , అమీనాభాధ్ కు చెందిన మురహరి రంజిత్ గారి నానమ్మ గారు లిమురహరి ఆగమ్మ గారు మృతి చెందిన విషయం తెలుసుకుని ఆగమ్మ గారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మురహరి విజయ్, వెంకన్న, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి.

చండి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎంచర్ల అంజనేయులు యాదవ్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 12: మెదక్ జిల్లా. శివంపేట మండలం, చండి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎంచర్ల అంజనేయులు యాదవ్ ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీలకు,కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎంచర్ల అంజనేయులు యాదవ్ గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ, ఓటర్ మహాశ్రయులను తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడం జరిగింది. ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరటం జరిగింది. అధికార పార్టీకి పట్టం కట్టండి అని చండి గ్రామ ప్రజలను అన్నా తమ్ముళ్లను, అక్కా చెల్లెళ్లను, గ్రామ పెద్దలను కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి ఎంచర్ల అంజనేయులు యాదవ్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండి గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు మరియు నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్ప గుడిలో పడిపూజ మరియు అన్నదాన కార్యక్రమం.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 12 డిసెంబర్ 2025.వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి వొల్లాల విష్ణుబాబు గారి సతీమణి వొల్లాల రాధిక జన్మదినాన్ని పురస్కరించుకొని, శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి నర్సంపేట దేవాలయంలో , 12 డిసెంబర్ 2025 తేదీన, ఉదయం 10:00 గంటలకు పడిపూజ కార్యక్రమం , మధ్యాహ్నం 02:00 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా పాల్గుణ నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని , సుమారు 13 మంది దంపతులు , దివ్య పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ పూజా కార్యక్రమాన్ని పూజా నిర్వాహకులు శ్రీమాన్ శ్రీ దేవేష్ మిశ్రా ( దేవాలయ అర్చకులు ) , వారి కరకమలచే దివ్యంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్య పడిపూజ నిర్వహించుకున్న వారు. వొల్లాల విష్ణు బాబు – రాధిక , ఇరుకు స్వరూప కోటేశ్వరరావు, మదనపల్లి అనిత ఉపేందర్, గంధం రోజా సుమన్, గంధం స్వర్ణలత ఉపేందర్, బాదం వనిత విజయ్, రంబీస్ వసంత శ్రీనివాస్, కర్రీ వెంకట దుర్గా శివాజీ, తాటికొండ సంధ్య గోపి, కోదాడ అనిత గోపాలకృష్ణ, ఎదలాపురం మేఘన మనోజ్, కూచన కవిత రాజు , రుద్రంగి నీరజ రాజన్న, ఇల్లందుల రచన సంతోష్ తదితరులు పాల్గొన్నారు. పడిపూజ అనంతరం అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది భక్తులు తరలి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాయత్రి స్కూల్ పాఠశాల కరెస్పాండెంట్ వి . రాధిక , ప్రిన్సిపాల్ వి. బాబు లతో పాటు అమరేందర్ , దేవేందర్ , ప్రియాంక, మమత , నర్సమ్మ మరియు చిన్నారులు పెద్దలు, అయ్యప్ప స్వాములు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.



## పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లులు అర్పించిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 12 డిసెంబర్ 2025.చెన్నరావుపేట మండలం , అమీనాభాధ్ గ్రామానికి చెందిన మురహరి చిన్నరవి తల్లి గారైన మురహరి ఆగమ్మ మృతి చెందిన విషయం తెలిసిన మాజీ జిల్లా ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న పి ఎ సి ఎస్ చెర్మన్ మురహరి రవి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, గ్రామ మాజీ ఎంపీటీసీ కడారి సునీత సాయిలు గ్రామ పార్టీ అధ్యక్షులు నార్లాపురం ఐలయ్య ,సర్పంచ్ అభ్యర్థి ముడుసు శ్రీకాంత్, ఎర్ర రాజన్న వార్డు సభ్యులు మాజీ వార్డు సభ్యులు పార్టీ ఉపాధ్యక్షులు నాయకులు కార్యకర్తలు మృతురాలి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్నిచ్చి పరమర్శించారు.



## కాపా సుధాకర్ గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు ఖమ్మం జిల్లా నాయకులు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్. పదవులు ఉన్న లేకున్నా ముప్పై సం.రాలు పైగా పార్టీ కి వెన్నుముకగా నిలిచి,పదవులు శాశ్వతం కాదని నిరూపించి పార్టీ కి కట్టుబడి పని చేస్తున్న కమిట్మెంట్ లీడర్ మన ప్రియతమా నాయకులు కాపా సుధాకర్ గారికి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు

## ధర్మసాగర్ రిజర్వాయర్‌లో ఎన్ఐటి ప్రొఫెసర్ ఆత్మహత్య



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. ఎన్ఐటి క్యాంపస్ నివాసి, కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పీ. వెంకట సుబ్బారెడ్డి (43) శుక్రవారం ధర్మసాగర్ రిజర్వాయర్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంతకాలంగా మానసిక బాధపడుతున్న ఆయన మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సుబ్బారెడ్డి ఆరోగ్య పరిస్థితి ఇటీవల మరింత దిగజారినట్లు తెలిసింది. మానసిక స్థితి అస్థిరంగా ఉండటంతో ఇంట్లో ఆందోళన నెలకొంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అన్వేషించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఆయన మృతదేహాన్ని గుర్తించినట్టు పోలీసులు సమాచారం ఇచ్చారు.ప్రొఫెసర్‌కు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అకడమిక్ ఫీల్డ్‌లో ప్రశాంత స్వభావం కలిగిన వ్యక్తిగా పరిచయం ఉన్న సుబ్బారెడ్డి మృతి పట్ల ఎన్ఐటి వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.ఘటనపై ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యుల వాంగ్మూలం ఆధారంగా మరణానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని పోలీస్ అధికారులు తెలిపారు.



## చర్చల కామ్రేడ్ కళ్లెపు చంద్రన్న 6 వర్ధంతి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి హైదరాబాద్ గన్ పార్క్ డిసెంబర్ 12 ప్రజా గొంతుక డేస్క్ శుక్రవారం రోజున హైదరాబాదులో అమరవీరుల స్థూపం దగ్గర గన్ పార్క్ వద్ద 2004 లో ప్రభుత్వంతో విప్లకారులు జరిపిన చర్చల్లో జనశక్తి పార్టీ తరుపున చర్చల ప్రతినిధిగా హాజరైన కల్లెపు చంద్రన్న 6 వర్ధంతి నివాళి కార్యక్రమం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టి యు జెఎసి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లకారులతో చర్చలు నిర్వహించింది, జనశక్తి పార్టీ తరపున పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవ రాజ్యం కోసం తన వంతు పాత్రను వహిస్తూ చర్చలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ కళ్లెపు చంద్రన్న ఆశయ సాధన కోసం నేటితరం పునరంకితం కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ బైరాగి, కళ్లెపు ప్రసాద్, వేముల యాదగిరి బాకారం లావణ్య, మల్లూరి అనిల్ కుమార్,రాము, హరి, గోశికె రవి, ధనలక్ష్మి, ఉగిరాల సుజి, మల్లేష్, రాజేష్, సాగర్, మాధవి లత, తదితరులు పాల్గొని కామ్రేడ్ కళ్లెపు చంద్రన్నకు ఘనంగా నివాళి అర్పించారు.

## మల్లన్న కళ్యాణానికి ఆగమ పండితులు.



ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి ఆదివారం రోజున జరగబోయే కళ్యాణానికి వీర శైవ ఆగమ సాంప్రదాయ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 మహా మండలేశ్వర్, మరియు డాక్టర్ మహ%శీ%త్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ స్వామీజీ శనివారం రోజున కొమురవెల్లికి విచ్చేయనున్నారు. మల్లన్న కళ్యాణం జరిగే పనులను తోట బావి ప్రాంగణమంతా తిలకించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి కృష్ణ ముదిరాజ్ ఇంటింటి ప్రచారం



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జినుకల కృష్ణ ,శైలజ దంపతులు సర్పంచ్ ఎన్నికల ప్రచారం భాగంగా దండు మల్కాపూర్ గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి "ఫుట్ బాల్ గుర్తు పైన ఓటు వేసి జినుకల కృష్ణను ఆశీర్వధించాలని అత్యధిక మెజారిటీ తో మన గ్రామ సర్పంచ్ గా గెలిపించండి అని అభ్యర్థించారు.గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు ఆలోచన చేయాలని అభివృద్ధి పట్ల అంకితం భావం ఉన్నవారిని గెలిపించాలని ఓటర్లను కోరారు.గ్రామము కృష్ణ ప్రచారం చేస్తున్న సమయంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గిర్కటి నిరంజన్ గౌడ్ ఎదురుపడడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గిరికటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ కృష్ణ చేసిన సవాల్ ను స్వీకరిస్తూ గ్రామంలో డబ్బులు మందు పంచవద్దని ధర్మ బద్ధంగా పోటీలో ఉండి ప్రచారం చేసుకుందామని అన్నారు. పోటీ చేస్తున్న మిగతా సర్పంచ్ అభ్యర్థులందరూ కూడా దీనికి సిద్ధంగా ఉండాలని వారు కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం13 డిసెంబర్2025



## ఉష్కాగుల వసంత కు నివాళు లర్పించిన విప్లవ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్: (హౌటుప్పల్)చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉష్కాగుల సురేష్ వాళ్ళ మాతృమూర్తి వసంత దశదినకర్మలో శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్, ఉష్కాగుల రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ బిక్షపతి వర్కాల రవి, పాండు, బొంగు రాజు, రాములు, దుర్గపతి, శ్రీశైలం, కృష్ణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## భర్త గెలుపుకై భార్య ప్రచారం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 12: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్ర గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా వారాల గణేష్ పోటీలో ఉన్నారు. భర్త గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వారల గణేష్ సతీమణి రాజేశ్వరి బ్యాటు గుర్తుపై ఓటు వేసి తన భర్తను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరుచున్నారు. గత సర్పంచి ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం జరిగిందని ఒక అవకాశం ఇస్తే, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చడమే లక్ష్యంగా, మరియు త్రాగునీటి సమస్యను, తీరుస్తానని, బస్టాండ్ వద్ద స్త్రీలకు పురుషులకు మూత్రశాలలను మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తానని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందించడంలో ముందుంటానని ప్రచారంలో తెలుపుతున్నారు. పుట్టిన ఊరికి సేవచాలని దృక్పథంతో రాజకీయాలోకి వచ్చానని ఆశీర్వదించి తన భర్తను గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరడం జరిగింది.



## సర్పంచ్ అభ్యర్థికి విరాళం అందజేసిన బొమ్మినేని భరత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి యువత రాజకీయాలలో ముందుకు రావాలనే ఉదేశ్యంతో ఆర్థిక వెనుక బాటుతో నిరుత్సాహ పడకూడదని రేఖంపల్లి గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి లికొలుగూరి సుజాత సుమంత్ కి 20000 రూపాయలుఆర్థిక సహాయం అందించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యువజన నాయకులు బొమ్మినేని భరత్ రెడ్డి మరియు 3000 రూపాయలు సహాయం అందించిన పొదిల రాజు గారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు , పొన్నం జనార్దన్ మాజీ సర్పంచ్ , మండల నాయకులు, కంచరకుంట్ల నర్సింహా రెడ్డి మరియు చారి యూత్ నాయకులు కాసు మహేందర్, మనుగొండ లక్ష్మణ్, కొమ్మెరా రవి గార్లు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోలెపల్లి శివ శంకర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):ఐనవోలు మండలం నరసింహుల గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోలపల్లి శివశంకర్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల ప్రచారం భాగంగా నరసింహుల గూడెం గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి "కత్తెర గుర్తు పైన ఓటు వేసి పోలేపల్లి శివశంకర్ రెడ్డి ఆశీర్వధించాలని అత్యధిక మెజారిటీ తో మన గ్రామ సర్పంచ్ గా గెలిపించండి అని అభ్యర్థించారు.గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు ఆలోచన చేయాలని అభివృద్ధి పట్ల అంకితం భావం ఉన్నవారిని గెలిపించాలని ఓటర్లను కోరారు.గ్రామము లో పోలేపల్లి శివశంకర్ రెడ్డి ప్రచారం చేస్తున్న సమయంలో గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి

రాజానాయక్ తండా సర్పంచ్ లోనావత్ శాంతాబాయిప్రజా గొంతుక న్యూస్,(డిసెంబర్ 12)సూర్యాపేట : మండల పరిధిలోని రాజా నాయక్ తండ సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్లు నూతనంగా ఎన్నికైన ఆ గ్రామ సర్పంచ్ లోనావత్ శాంతాబాయి అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో సమీప అభ్యర్థి పై 49 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు చెప్పారు. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం, ఇందిరమ్మ ఇళు ్ల, పెన్షన్లు, వీధిదీపాలు, సిసి రోడ్లు ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా అహర్నిశలు పాటుపడతామని పేర్కొన్నారు. తమతోపాటు వార్డు సభ్యులను గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.




## స్వతంత్ర అభ్యర్థినీ గెలిపించాలి.

తేలు ఇస్తారి పిలుపు ప్రజా గొంతుక కొమురవెల్లి: మండలంలోని అయినాపూర్ గ్రామ సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. 3 వార్డు ప్రచారంలో భాగంగా అభ్యర్థి దండు స్వర్ణలతరాజు శాలువాతో సన్మానం చేసి విజయ సంకేతనం అందించినారు. ఈసందర్భంగా అభ్యర్థి అనంతరం తేలు ఇస్తారి మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన సమస్యలు అభ్యర్థి గెలవగానే గ్రామ కోతుల వలన ప్రజలకు విద్యార్థులను 300 మందికి పైగా కరిచి గాయాలైన పరిస్థితి గ్రామంలోవుంది.గ్రామంలో కోతులను పట్టించి ఫారెస్ట్ లో వదిలే విధంగా నేను కృషి చేస్తాను అని అన్నారు.ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి,రేషన్ కార్డులు అంత్యోదయ కార్డులు వితంతు వికలాంగులకు వృద్ధులకు పింఛన్ అర్హులకు వచ్చే విధంగా చేసాను అనిగ్రామంలో గ్రంథాలయం యువతకు ఓపెన్ జిమ్ గ్రామపంచాయతీ లావాదేవీలు నోటీస్ బోర్డులో ఏర్పాటు చేస్తాను అని అన్నారు.ప్రైవేటు ప్రభుత్వ మెడికల్ క్యాంపులు ఏర్పాటు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహం అందే విధంగా మరియు మధ్యాహ్న భోజనం నాణ్యత గా ఉండే విధంగా ప్రతివారం ఏదో ఒక రోజు విజిట్ చేసి చూస్తాను అని అన్నారు.దండు స్వర్ణలత రాజు గార్లు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడవాలంటే కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పుల్లంపల్లి సాయిలు మహిళా సంఘ ఐద్వా గ్రామ అధ్యక్షురాలు పుల్లంపల్లి నరసవ్వ కానుగుల రాజు సున్నం యాదగిరి ఎల్లయ్య కర్రోళ్ల ఇందిరా దండు నర్సింలు తేలు నవనీత%ంటఱ% మండల కార్యదర్శి కర్రోళ్ల రాకేష్ తదితర మూడో వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి

గంగాదేవి పెల్లీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కూసం స్వరూప రమేష్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ జిల్లా,గీసుగొండ మండలం,గంగదేవిపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కూసం స్వరూప రమేష్ ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీలకు,కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధి ద్యేయంగా,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కూసం స్వరూప రమేష్ గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ,ఓటర్ మహాశ్రయులను తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడం జరిగింది.ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరటం జరిగింది.అధికార పార్టీకి పట్టం కట్టండి అని గంగాదేవి పెల్లీ గ్రామ ప్రజలను అన్నా తమ్ముళ్లను,అక్కా చెల్లెళ్లను,గ్రామ పెద్దలను కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి కూసం స్వరూప రమేష్ కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కన్నె లింగమూర్తి,పెండ్లి జమున,మేడిద ప్రశాంత్,గోపాల మాధురి,గూడ మంజుల,పెళ్లి సరూప,కొడాలి కవిత,గోపతి మల్లయ్య,గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులు మరియు నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గ్రామ అభివృద్దే నా ముందున్న లక్ష్యం..... పదవుల కోసం రాలే ప్రజా సేవ కోసం వచ్చా...



మొండికుంట సర్పంచ్ : మద్రి సంధ్యారెడ్డి...

అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్: జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మండలంలో గల మొండికుంట గ్రామ పంచాయతీ నుండి బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి గెలుపొందిన మద్రి సంధ్యారెడ్డి మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాకు రోల్ మోడల్ గా చేస్తానని, మా కుటుంబం నుంచి గతంలో ఆదరించినట్టు నన్ను ఆదరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, పదవుల కోసం రాలేదని ప్రజా సేవకే వచ్చానని పదవులు మా కుటుంబానికి కొత్తేమీ కాదని తెలిపారు. గ్రామంలో ప్రజలకు ఎ సమస్య వచ్చిన మా ఇంటి గడి తెరిచే ఉంటుందని అన్నారు.




## భూరెడ్డి ఘన విజయం.... నా విజయం మీ అందరిది... గ్రామభిరుద్దే నా ముందున్న లక్ష్యం..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/12 : స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూరెడ్డి స్వాతి రెడ్డి తన సమీప బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి టేకుల సురేష్ రెడ్డి పై 195 ఓట్లు భారీ మెజార్టీ తో గెలుపొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇంత భారీ మెజార్టీ అందించిన రామచంద్రపురం గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని ,నా గెలుపుకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు స్థానిక ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులు అని అన్నారు. ఇక నుంచి పంచాయతీ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పన కు కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి,భూరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలోటిడబ్ల్యూజెఎఫ్‌వినతి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12 ( ప్రజా గొంతుక )మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ కు టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టెల మల్లేష్, గడ్డమీది అశోక్ లు మాట్లాడుతూ... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్లస్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని వెంటనే ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేశారు.వయస్సు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. విద్యాశాఖ అధికారులు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలని తెలిపారు. చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ఎమ్‌ప్యానల్ మెంట్లో చేర్చాలని, వ్యాపార ప్రకటనలు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలని వివరించారు. రాష్ట్రంలో జిల్లాల్లో మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యలపై మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించి మా పరిధిలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిగతా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జగదీశ్వర్ గుప్తా,టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావలి మోహన్, సహాయ కార్యదర్శి పి.శంకర్, చిన్న బాబు, రహీం ఖాద్రి, రమేష్, కొండల్ రెడ్డి, పర్వీజ్ అహ్మద్, డి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర అభ్యర్థిగా సూది అనూష రాజశేఖర్ రెడ్డిని గెలిపించండి

వలిగొండ డిసెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డి లను ఆశీర్వదించి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. మా మామ ఆశయ సాధన కోసం మేము ముద్దాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని మా మామ కోరిక నెరవేర్చడానికి మీ ముందుకు వచ్చానని నాకు ఓటు వేసి గెలిపించి ముద్దాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆమె గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు వాకిటి గంగిరెడ్డి, నాయిని నర్సిరెడ్డి నాయిని మాధవరెడ్డి వాకిటి శ్రీనివాస్ రెడ్డి వాకిటి వెంకటరెడ్డి మీసాల కిష్టయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా గెలిపించండి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించండి



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్)చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కొండ హారిక విజయకుమార్ గౌడ్ కోరారు అదేవిధంగా వార్డు మెంబర్ల కు కూడా మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ శ్రేయస్సు కు అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు ఆలోచన చేసి మన యొక్క ఉంగరం గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా మమ్మల్ని గెలిపించాలని కోరారు.గ్రామంలోని ఓటర్లను కలుస్తూ గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి ప్రభంజనం.



-మొదటి విడత ఎన్నికల్లో కనివిని ఎరుగని రీతిలో 75% సర్పంచు స్థానాలు ఎమ్మెల్యే మద్దతుదారుల కైవసం.-గద్వాల నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి ద్వారానే సాధ్యమని నమ్మిన నియోజకవర్గ ఓటర్లు.-గెలిచిన సర్పంచులతో కిటకిటలాడిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం.గద్వాల నియోజకవర్గంలో బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రాజకీయ చతురత ఎవరికి లేదనే చెప్పాలి. శాసనసభ ఎన్నికల నుండి ఎమ్మెల్సీ మరియు నేడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తన సత్తా చాటుతూనే ఉన్నారు. ఎక్కడా లేని విధంగా నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో నలుగురు వ్యక్తులు మహాకూటమి పేరుతో ఒకరికోరు లోపాయి ఒప్పందంతో తమ అభ్యర్థులు సహకరించుకున్నా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఒక్కడే తన అనుచరులకు మద్దతు మొదటి విడత ఎన్నికల్లో కనివిరి ఎరుగని రీతిలో స్థానా లను గెలుపొందారు గెలుపొందారు. గద్వాల, కేటీ దొడ్డి, గట్టు, ధరూర్ మండలాల్లోని 106 స్థానాల్లో సర్పంచ్ ఎన్నికలు జరిగితే అందులో సుమారు 75% స్థానాలు తమ మద్దతుతారులు గెలుపొందడం ప్రజల్లో తనకున్న అభి మానం మరోసారి నిరూపితమైంది అప్పటికి ఎప్పటికీ తనను నమ్ముకున్న కార్యకర్తలకు కానీ ప్రజలకు గాను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నైజం. గద్వాల నియోజకవర్గం లో కనివిని ఎరగని రీతిలో 75% తన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి ఇటీవల రెండు తెలుగు రాష్ట్రా లలో తనను ఏ విధంగా అయితే వక్రీక రించి తప్పుగా చూపించారో వాటికి నేడు ప్రజల ఇచ్చిన తీర్పుతోనే సమాధానం చెప్పిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏ ఎన్నికైనా తన ట్రేడ్ మార్క్ చూపించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గ్రామా ల అభివృద్ధిని మరిచి, పదవులను, అడ్డు పెట్టుకొని స్వలాభాల కోసం పాకులాడే నాయకులు ఉన్న ఈ రోజులల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు తన ప్రజల కోసం తన సర్పంచ్ అభ్యర్థులను అభి వృద్ధి పథంలో నడిపించడానికి కష్టపడి గెలిపించుకొని ముందుకెళ్తున్నారు. అదేవిధంగా ఈ నెల 14న మల్దకల్ మండలంలో రెండవ విడత ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే మద్దతుదారులు విజయం సాధిస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



## బైక్ -బొలెరో వాహనం డి వ్యక్తి మృతి

వాహనం డ్రైవర్ పరార్..జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, మండల కేంద్రమైన రాజోలిలో గురువారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఆజాద్ నగర్ సమీపంలో (రాజోలి నుండి శాంతినగర్ పోయే రహదారి)చర్చి దగ్గర ద్విచక్రవాహనాన్ని ,ఎదురుగా బొలెరో వాహనం అతివేగంతో అప శ్రవ్య దిశలో ఢీకొనడంతో బైక్ వ్యక్తి కబుల హుస్సేన్ (52) అక్కడికక్కడే చనిపోయాడు. బొలెరో వాహనం డ్రైవర్ ,బైక్ వ్యక్తి చనిపోయినాడు అని తెలిసి, వాహనాన్ని ఘటన స్థలంలోని వదిలేసి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని అంబులెన్స్ ద్వారాకర్నూల్ కు ఆసుపత్రికి తరలించడం జరిగిం ది. రోడ్డు ప్రమాదం జరిగి 20 గంట లు దాటినా కూడా నిందితున్ని పోలీసులు అరెస్టు చేయలే దని,పోస్టుమార్టం అనంతరం మృతుడి బంధువులు , కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలతో కలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లి కబుల హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. మద్యం మత్తులో బొలెరో వాహనం నడిపి, ఒక వ్యక్తి ప్రాణం కోల్పోయిన ఘటనలో తప్పు చేసిన వ్యక్తిపై ఇంకా చర్యలు తీసుకోకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై తగిన చర్యలు తీసుకో వాలని పోలీస్ అధికారులను కోరారు.



## గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు.. మల్లెలమడుగు గ్రామ సర్పంచ్ : మచ్చ నరసింహారావు ..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్/12: మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్ మచ్చ నరసింహారావు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు రుణపడి ఉంటా, ఇది నా గెలుపు కాదు, మీ గెలుపు. మీ అందరి ఆశీర్వాదంతో పంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తా అని, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు నా గెలుపుకి కారణం, గ్రామప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ,వారి సమస్యలు పరిష్కరిస్తూ ముందు సాగుతా. నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి మరియు నా గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,సిపిఐ,టిడిపి నాయకులు పేరు పేరునా నా హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.



## మల్లన్న నిత్య ఆభరణాలు సంసిద్ధం.

ప్రజా గొంతుక కొమురవెల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఇటీవల గర్భాలయాన్ని రద్దు చేసిన అధికారులు, మల్లికార్జున స్వామి వారికి అలంకరించిన ఆభరణాలు త్రిశూలం, ఖడ్గం, కిరీటం,సామాగ్రి హైదరాబాద్ కు చెందిన కంసాలులు ఆదివారం జరగబోయే కళ్యాణానికి శుక్రవారం రోజున మెరుగు పట్టించి ఆలయ వర్గాలకు అందచేయడం జరిగింది.





## ఆశీర్వదించి గెలిపించండి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి

సామ సరస్వతి రాంరెడ్డివలిగొండ డిసెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధిమండల పరిధిలోని ముద్దాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సామ సరస్వతి రామ్ రెడ్డి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. శుక్రవారం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం13 డిసెంబర్2025



## అఖండ2 సినిమా టికెట్ ధరల పెంపు నాకుతెలియకుండాజరిగింది

సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:12 అఖండ2 సినిమా టికెట్ ధరల పెంపు నాకు తెలియకుండా జరిగిందిఇకముందు ఎలాంటి సినిమాలకు టికెట్ ధరలు పెంచేది లేదు.హీరోలకు అన్ని కోట్ల రెమ్యూనరేషన్ ఎందుకు ఇస్తున్నారు.అఖండ 2 విషయంలో నాకు తెలియకుండా పొరపాటున టిక్కెట్లు పెంచుకోవడానికి అనుమతి ఇచ్చారు.నేను గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమంలో బిజీగా ఉన్నాను,ఈసారి నా శాఖ అధికారులు పొరపాటున పెంచేశారు.సినిమా అనేది మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలు చూసేది, ఇష్టమున్నట్లు టికెట్ ధరలు పెంచితే ఎలా..?సినీ ఇండస్ట్రీ వ్యక్తులు ఎవరూ టికెట్ ధరలు పెంచమని నన్ను అడగకండి

## డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





ప్రజా గొంతుకా కూకట్ పల్లి ప్రతినిధి: కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు నియోజకవర్గ కార్పొరేటర్లు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి ఇటీవల విభజించిన డివిజన్లకు సంబంధించి కొన్ని కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వేరే నియోజకవర్గానికి సంబంధించిన పరిధిలు కూకట్పల్లి నియోజకవర్గం లో కలవడం.. అలాగే కూకట్పల్లి నియోజకవర్గంలో వేరే నియోజకవర్గానికి కలవడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని ...అందువల్ల ప్రజలకు కూడా ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉంటుంది కావున ఒకసారి సమీక్షించి ఏ నియోజకవర్గానికి సంబంధించి అవే పరిధిలు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని.. దానికి సంబంధించిన వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహ యాదవ్ ,ఆవుల రవీందర్ రెడ్డి ,జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్ ,మహేశ్వరి శ్రీహరి, సబియా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ ,పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు..



## నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు మెంబెర్స్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన.



–జోగుళాంబ గద్వాల్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితా తిరుపతయ్య.నేడు జోగుళాంబ గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో పెద్దపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్పర్సన్ సరితా తిరుపతయ్య బలపరిచిన సర్పంచ్ దేవరాజ్ ఉప సర్పంచ్ హరికృష్ణ, వార్డు మెంబర్లు కొత్తింటి వెంకటన్న, పరమేష్, హరికృష్ణ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలుపొం ది నందున గద్వాల్ మండలం సరిత అమ్మ క్యాంప్ కార్యాలయం నందు సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబెర్స్ ను శాలువాతో సన్మానించించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ.. నా పై నమ్మకం ఉంచి నన్ను ఆయన ఆశీర్వదించడం, ప్రజలు అభివృద్ధి కోసం సర్పంచ్ గా అవకాశం ఇచ్చినందుకు నా గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య ప్రత్యేక ధన్యవా దములు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు,కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్నికలలో నిర్లక్ష్యం ? షోకాజ్ నోటీసులు! జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విధులలో నిర్లక్ష్యం చూపిన 181 మంది ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు వెల్లడించారు. డిసెంబర్ 10, 11 తేదీల్లో విధులకు గైర్హాజరైని 53 మంది పోలింగ్ అధికారులు, 128 మంది ఓపిఓలను ఈ చర్య కింద శిక్షించినట్టు కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్, ఎన్నికల విధులలో సమర్థత, సమయపాలన అత్యంత కీలకమని, ఏ విధమైన తలదన్ని, నిర్లక్ష్యాన్ని అనుమతించరని స్పష్టంగా పేర్కొన్నారు. ఈ షోకాజ్ నోటీసులు ఉద్యోగులను గుర్తు చేయడం, భవిష్యత్తులో ఎన్నికల ప్రక్రియలో మరింత జాగ్రత్త పాటించేందుకు ఉదాహరణగా ఉంటాయి. ఎన్నికల కార్యకలాపాలు సాఫీగా, పారదర్శకంగా, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా జరిగేలా జిల్లా కార్యాలయం పర్యవేక్షణ కొనసాగిస్తుందని కలెక్టర్ హర్ష తెలిపారు.



## ఆశీర్వదించి గెలిపించండి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి

శివరాత్రి నరసింహ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థివలిగొండ డిసెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శివరాత్రి నరసింహ ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధికమైన తో గెలిపించాలని శివరాత్రి నరసింహ జంగారెడ్డిపల్లి గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా నన్ను గెలిపించినట్లయితే స్థానిక శాసన భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో జంగారెడ్డి పల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, బద్దం రఘుపతి రెడ్డి, శివరాత్రి నరసింహ, శివరాత్రి రవి, వరికుప్పల మల్లేశం, ఆలకుంట్ల అంజయ్య, గొంత రాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## వార్డులు,మున్సిపాలిటీల విభజన సమస్యలపైఎమ్మెల్యేప్రత్యేకసమావేశం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 12 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వార్డులు, మున్సిపాలిటీలు ఏర్పాటు, విభజన సమస్యలపై శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశం లో సంబంధిత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.సమావేశంలో ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జిహెచ్ఎమ్సీ పరిధిలోని 8 డివిజన్లు, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల డివిజన్ల విభజన ప్రక్రియను సమీక్షించారు. ప్రజల అభ్యంతరాలను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ఇచ్చినా అవసరమైన వివరాలు ప్రజలకు అందించకపోవడం వల్ల పెద్ద ఎత్తున అయోమయం ఏర్పడిందని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే సమావేశంలో క్రింది ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ 1 ) డివిజన్ల విభజన ప్రక్రియ సక్రమంగా, విధివిధానాలకు అనుగుణంగా జరగలేదని, 2) పునర్విభజనకు అవసరమైన తాజా డివిజన్ మ్యాప్‌లు ఇప్పటికీ అందించలేదని 3) ప్రతి డివిజన్ పరిధిని గుర్తించేందుకు అవసరమైన ఇంటి నంబర్ల వివరాలు ప్రకటించలేదని,4) జనాభా లెక్కల ప్రకారం ఎన్యూమరేషన్ బ్లాక్‌ల వివరాలు వేల్లడించలేదని,5) పోలింగ్ బూత్‌ల జాబితా కూడా ప్రకటించలేదని,6) కాలనీ పేర్లు స్పష్టంగా లేకపోవడం వల్ల ప్రజలు తమ డివిజన్ సరిహద్దులను గుర్తించలేకపోతున్నారన్నారు.ఈ ముఖ్యమైన వివరాల లేమితో నిర్ణయించిన గడువు లోపల ప్రజలు ఎలా అభ్యంతరాలు సమర్పించగలరు అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.నియోజకవర్గ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వెంటనే డివిజన్ మ్యాప్‌లు, కాలనీ జాబితాలు, ఇంటి నంబర్ వివరాలు, పోలింగ్ బూత్ సమాచారం,ఎన్యూమరేషన్ బ్లాక్ డేటా, అన్ని విషయాలు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కూడా ఈ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సంబంధిత జిహెచ్ఎమ్సీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.



## గడపరవీందర్‌కత్తెరగుర్తుకు ఓటు వేసి గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గడప రవీందర్ ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీలకు,కులమతాలకతీతంగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవీందర్ గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ,ఓటర్ మహాశ్రయులను తమ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకోవడం జరిగింది.ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని కోరటం జరిగింది.అధికార పార్టీకి పట్టం కట్టండి అని లక్ష్మీపురం గ్రామ ప్రజలను అన్నా తమ్ముళ్లను,అక్కా చెల్లెళ్లను,గ్రామ పెద్దలను కోరుతున్న సర్పంచ్ అభ్యర్థి రవీందర్



## గ్రామాభివృద్ధికి కృషి

ఎర్కారం నూతన సర్పంచ్ కుంటిగొర్ల శ్రీను యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 12)సూర్యాపేట : ఎర్కారం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఎర్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కుంటిగొర్ల శ్రీను యాదవ్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో సమీప అభ్యర్థిపై 154 ఓట్లతో మెజారిటీ సాధించినట్లు చెప్పారు. తనతోపాటు ఐదు ఐదు వార్డులలో గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## నూతన సర్పంచ్,ఉపసర్పంచు లను వార్డు మెంబెర్స్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన.

–జోగుళాంబ గద్వాల్ జిల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమతి.బండ్ల లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి గారు.నేడు జోగుళాంబ గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో కోతులగిద్ద, మాల్ దొడ్డి గ్రామలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుబండ్ల లక్ష్మీచం ద్రశేఖర్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలుపొంది నందున ధరూర్ మండలం బీసీ ఎస్ ఆర్ కాంప్లెక్స్ నందు సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబెర్స్ ను శాలువాతో సన్మానించించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడు తూ..నా పై నమ్మకం ఉంచి నన్ను ఆయన ఆశీర్వదించడం, ప్రజలు అభివృద్ధి కోసం సర్పంచ్ గా అవకాశం ఇచ్చినందుకు నా గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ.బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ సర్పంచ్ లు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధరూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఘనవిజయం ధరూర్ గ్రామ సర్పంచుగా డి.ఆర్.

# విజయ్ 2616 ఓట్ల మెజారిటీతో

– ఉపసర్పంచ్ గా కురువ ఈదన్న- గద్వాల మార్కెట్ మాజీ డైరెక్టర్ గారు కరెప్ప కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది నేడు జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల%శీ ం% గ్రామ సర్పంచ్ గా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి డి.ఆర్. విజయ్ కుమార్ ను గద్వాల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ ధరూర్ కర్రెప్ప డి.ఆర్ విజయ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన పోరాడే భాస్కర్ రెడ్డినిగెలిపించండి.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్.సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం సిపిఐ ప్రచారం.ప్రజా గొంతుక చేర్యాల : ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే కత్తుల భాస్కర్ రెడ్డికే ప్రజలు పట్టం కట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే అశోక్ అన్నారు. శుక్రవారం చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కత్తుల భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉద్యమాలు నిర్వహిస్తూ గ్రామ మండలంలో నెలకొన్న అనేక సమస్యల సాధనలో భాస్కర్ రెడ్డి కీలకపాత్ర పోషించారని అన్నారు. గ్రామంలో నెలకొన్న త్రాగునీరు, సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం, వీధి దీపాలు కావాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనిచేశారని, గ్రామంలో పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి భవనం పూర్తయినంతవరకు పట్టు వీడకుండా పనిచేశారని, కడవేరు వంతెన నిర్మాణం చేపట్టాలని అధికారులకు వినతిపత్రాలు ఆందోళనలు నిర్వహించి స్పందన లేకపోవడంతో గాడిదకు వినతిపత్రం ఇవ్వడానికి కారణంగా అప్పటి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి స్పందించి 24 గంటల్లోపు భూమి పూజ చేశారని తెలిపారు. గ్రామపంచాయతీలో అక్రమాలకు గురైన రూ. 2.43,192 లక్షల నిధులపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ చేయించి అక్రమనకు గురైన నిధులను రికవరీ చేపించారని, పోతిరెడ్డిపల్లి గ్రామం మీదుగా సిద్దిపేట డిపో నుండి వెళ్లే బస్సు సౌకర్యాన్ని కల్పించడం కోసం కృషి చేశారని అన్నారు. అర్హులైన పేదలందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు పథకాలను పేదలకు అందజేయడంలో భాస్కర్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని, వడ్ల కొనుగోలు కేంద్రం పడమటి కేశవపూర్ లో ఉండగా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. విద్యావేత్తగా, ఉద్యమకారుడిగా పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ముందుకు వస్తున్నాడని భాస్కర్ రెడ్డి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, జింకల బాలమల్లు, రాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాం

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెముడాల అనిత నర్సింగ్ యాదవ్వలిగొండ డిసెంబర్ 12 ప్రజా గొంతుక ప్రతినిధి నాపై నమ్మకంతో బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని వెల్వర్తి గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి చెముడాల అనిత నర్సింగ్ యాదవ్ అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, ఎడవల్లి నరసింహ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# బ్యాట్ గుర్తు గెలుపు గ్రామ అభివృద్ధికి మలుపు

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) చౌటుప్పల్ మండల దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ పోటీలో ఉన్నారు.గౌరీ శ్రీనివాస్ గౌడ్ గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి ఓటర్ మహాశయులను కోరారు. సర్పంచ్ గా ఒక అవకాశం ఇస్తే, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చడమే లక్ష్యంగా, మరియు గ్రామ సమస్యను, తీరుస్తామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను అందించడంలో ముందుంటానని ప్రచారంలో తెలుపుతున్నారు. సర్పంచ్ అభ్యర్థి గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఊరికి సేవచాలని దృక్పథంతో రాజకీయాలోకి వచ్చానని ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్ మహాశయులను కోరడం జరిగింది.అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ వార్డ్ అభ్యర్థులను గెలిపించాలని గౌరీ శ్రీనివాస్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జులు బాబా షరీఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య మాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్ పన్నాల రాజు రెడ్డి పోటీచేసే వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తూల్ల లతా మల్లేశం ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 12 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి తుల్ల లతా మల్లేశం లను ఆశీర్వదించి ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. అగ్గిమల్ల గ్రామ ప్రజల కోసం మేము గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నామని గ్రామంలో ఇలాంటి సమస్య ఉన్న ముందుండి పరిష్కరిస్తామని మీ ఆశీస్సులతో ముందుకు వచ్చామాని నాకు ఓటు వేసి గెలిపించి అగ్గిమల్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఆమె గ్రామ ప్రజలను కోరారు.



## వనపర్తిలోజరిగిన బాలుర హాకీ టీమ్ స్టేట్ లెవల్లో

# నల్గొండ జిల్లా ద్వితీయ స్థానం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:1214 సంవత్సరాల లోపు బాలురు హాకీ టీమ్ స్టేట్ లెవెల్ వనపర్తి లోజరిగిన మీట్ లో నల్గొండ జిల్లా ద్వితీయ స్థానంలో గెలుపొందినారు,భిక్షపతి బొల్లరపు డీఈఓ నల్గొండ, డి వై ఎస్ ఓ మహమ్మద్ అక్బర్ అలీ , ఎస్ జి ఎఫ్ సెక్రటరీ దగ్గుబాటి విమల,నల్గొండ హాకీ అసోసియేషన్ నల్గొండ అధ్యక్షుడు ఇమామ్ కరీం , అభినందనలు ధన్యవాదాలు తెలిపారు కోచ్ %ం% మేనేజర్ యావర్ ని ప్లేయర్స్ కి అభినందనలు తెలిపారు



# రోడ్డు ప్రమాదం... నిఖిల్ చెరగని జ్ఞాపకంగా మారిన రోజు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన ఆవెల్లి సమ్మరావు కుమారుడు నిఖిల్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో విషాదకరంగా మృతి చెందడం గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. పరస్పర ప్రేమ, సహాయసిద్ధతతో అందరికీ ఆదర్శంగా నిలిచిన నిఖిల్ అకాల మరణం గ్రామంలోనే కాక స్నేహితుల హృదయాల్లోనూ తీరని శోకాన్ని మిగిల్చింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్నేహితులు, గ్రామస్థులు కన్నీటి శ్రద్ధాంజలి ఘటించారు.చిన్న వయస్సులోనే కుటుంబాన్ని ముందుకు నడిపించాలని కలలు కనిన నిఖిల్ దురదృష్టకరంగా జీవన ప్రయాణం ముగిసిపోవడం ప్రతి ఒక్కరి మనసును కలచివేసింది. ఈ కష్టసమయంలో శుక్రవారం స్నేహితులు, గ్రామ పెద్దలు, బంధుమిత్రులు కలిసి ఆవెల్లి సమ్మరావు కుటుంబాన్ని పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.నిఖిల్ మరణం పట్ల స్నేహితులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, అతని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంచి మనసున్న, అందరిని తనతో కలుపుకుని నడిపించే యువకుడిని కోల్పోవడం గ్రామానికి అపార నష్టం అని భావిస్తూ, ఆయన మంచి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీలకుంట మాజీ సర్పంచ్ దొండపాటి శ్రీనివాస్ రెడ్డి, పోత్కపల్లి మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి (సూపర్), మాజీ ఎంపిటిసి రెడ్డి శ్రీనివాస్ గౌడ్, వేయికళ్ల తిరుపతి, డాక్టర్ శ్రీనివాస్, వీరబ్రహ్మాచారి, అగ్గి ఎల్లయ్య గౌడ్, సురేష్, బూర రవీందర్, మెకానిక్ శ్రీనివాస్, పుల్లూరి పృథ్వీరాజ్, రాగిడి రాజు, ఆవు నూరి రాజయ్య, విజయ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ పోదెం వీరయ్య గారు గెలిచిన వారికి అభినందన సభ

భద్రాచలం నియోజకవర్గం- భద్రాచలం, దుమ్ముగూడెం మరియు చర్ల మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన గౌరవ %ు+ఖీంజ% చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య గారులి ు కార్యకర్తల ప్రాధాన్యతపై ఘాటైన సందేశం వెంకటాపురం డిసెంబర్ 14 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : భద్రాచలం నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను విజయం సాధింపజేసిన ప్రజలకు గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలకు నాయకులు ఎల్లప్పుడూ అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వాలని, కార్యకర్తలే పార్టీ బలం, పార్టీ ఆధారం, పార్టీ భవిష్యత్తు అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, లేనప్పటికీ పార్టీ పతాకాన్ని ఎత్తిపట్టిన నిజాయితీగల సీనియర్ కార్యకర్తలు, స్థానిక నాయకులకు సముచిత గౌరవం, స్థానాలు ఇవ్వడం పార్టీలో శిస్తు, ఐక్యత కోసం అత్యవసరమని తెలిపారు కొత్త నాయకత్వం మంచిదే కాని పార్టీని కష్టకాలంలో జండా మోసిన కార్యకర్తలను విస్మరించడం పార్టీకి చాలా పెద్ద నష్టం అని హితవు పలికారు. ఇటువంటి పరిస్థితులు కొనసాగితే పార్టీ విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉన్నదని, అది ఎవరికి కూడా మేలు కాదని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.చర్ల మండలంలోని వ్యవహారాలపై కఠిన వ్యాఖ్యలు చర్ల మండలంలో జరిగిన మేజర్ గ్రామపంచాయతీ మరియు ఇతర పంచాయతీల ఎన్నికల్లో కొంతమంది కాంగ్రెస్ నాయకులు అని చెప్పుకుంటూ బహిరంగంగా %ు=ూ% అభ్యర్థులకు సపోర్ట్ చేయడం తాను అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నానని శ్రీ వీరయ్య గారు వెల్లడించారు.కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థులు ఉన్నప్పటికీ, తమ పార్టీకి చెందిన కొందరు నాయకులు ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల పక్షాన నిలబడి, కాంగ్రెస్ కార్యకర్తలను అవమానించే విధంగా వ్యవహరించడం అంగీకారయోగ్యం కాదని అన్నారు.ఒక మేజర్ పంచాయతీలో మాత్రమే కాకుండామండలంలోని పలు గ్రామపంచాయతీలలో నిజాయితీగల కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడ నిలబడ్డా అక్కడ వారిని ఇబ్బందులకు గురి చేసిన ప్రతి సంఘటనను పార్టీ గమనంలో ఉంచుకుంటుంది అని స్పష్టం చేశారు.ఇలాంటి వ్యవహారాలు మళ్లీ పునరావృతమైతే,వ్యవస్థలో వ్యక్తుల కంటే పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలే ఇంపార్టెంట్ వారి మనోభావాలు దెబ్బతినే పరిస్థితి రానీయను అని ఆయన కఠినంగా హెచ్చరించారు.కార్యకర్తలు ధైర్యంగా, ఐక్యతతో నిలబడితేనే పార్టీ ఒకే తాటిపై నడుస్తుంది. అవసరమైతే కార్యకర్తల తరఫున తానే ముందుంటానని, వారిని ఎవరూ నిర్లక్ష్యం చేయలేరని శ్రీ పొదెం వీరయ్య గారు స్పష్టం చేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ప్రచారంలో దూసుకుపోతున్న
# నల్ల నీరజ సతీష్ రెడ్డి



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి నల్ల నీరజ, సతీష్ రెడ్డి ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు. గొల్లపెల్లి గ్రామ అభివృద్ధి జరగాలంటే స్పానర్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను నల్ల నీరజ, సతీష్ రెడ్డి కోరుకుంటున్నారు

# నాంసాని లత రాజ్ కుమార్ లేడీ పర్స్
# గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**జగిత్యాల జిల్లా డిసెంబర్ 11 ప్రజా గొంతుక న్యూస్**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నాంసాని లత రాజ్ కుమార్ ఎన్నికల ప్రచారంలో కలిసి డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి నాంసాని లత రాజకుమార్ ఉదయం 8 గంటల నుండి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున స్థానికంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ అండదండలతో అభివృద్ధిలో దూసుకుపోదామని మీ ఓటు లేడి పర్స్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లని వేడుకున్నారు




# కత్తెర గుర్తుకు ఓటేద్దాం
# అభివృద్ధిని సాధిద్దాం

**ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు** కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన కంచపోగు రుక్మిణి భర్త కృపంద్రయ్యస్వాతంత్ర సర్పంచి అభ్యర్థిగా కత్తిర గుర్తుపై పోటీ చేయుచున్నారు. కావున గ్రామ అభివృద్ధిని కాంక్షించే మహిళలు గ్రామ యూత్ మరియు పెద్దలు ఎంతో సహకారం ఆమెకు అందిస్తున్నారు. అందరి ఆదరణతో ముందుకు వెళుతున్న కంచపోగు రుక్మిణి గారి కత్తెర గుర్తుపై మనందరం ఓట్లు వేసి ఆమెను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలు అందరూ ముక్తకంఠంతో కోరుచున్నారు.